బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక



మలక్‌పేటలోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించిన నవ దుర్గామాత అమ్మవారి బోనాల ఉరేగింపులో పోతురాజుల విన్యాసాలు



మన్సూరాబాద్, సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని అమ్మవారికి పూజలు చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

మలక్‌పేట, జూలై 21 : బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అఖిల హైదరాబాద్ హమాలీ సంఘం చైర్మన్, తెలంగాణ చాంబర్ అగ్రిట్రేడర్స్ అసోసియేషన్ చైర్మన్ చేగూరి వెంకటరమణ అన్నారు. మలక్‌పేట లోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌లోని నవ దుర్గామాత ఆలయంలో ఆదివారం అఖిల హైదరాబాద్ హమాలీ సంఘం, పవర్ టిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా చేగూరి వెంకటరమణ హాజరై అమ్మ వారికి పూజలు చేశారు. హైదరాబాద్ హమాలీ సంఘం ఆధ్వర్యంలో ప్రతియేటా ఉత్సవాలు నిర్వహించటం మార్కెట్లో ఆనవాయితీ అని, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న హమాలీ సంఘం నాయకులు అభినందనీయులన్నారు. కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ సత్యలింగం, అధ్యక్షుడు కె.సురేశ్, ప్రధాన కార్యదర్శి దానం శేఖర్, ఉపాధ్యక్షులు కథలయ్య, లక్ష్మణ్,రాజు, కోశాధికారి ఎన్.రవీందర్‌కుమార్, సంయుక్త కార్యదర్శులు ఎం కుమార్, డి.రాజు, పి.నర్సింగ్‌రావు, కె.మురళి, కార్య నిర్వహక కార్యదర్శులు బి.శంకరప్పా, కుమార్, వెంకటేశ్, శర్నప్పా, రమేశ్, పవర్ టిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.రమేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, సభ్యులు మల్లేశ్, యాదయ్య, రాము పాల్గొన్నారు.

మలక్‌పేటలోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌లోని నవ దుర్గామాత ఆలయంలో అమ్మవారికి పూజలు చేస్తున్న హమాలీ సంఘం చైర్మన్ చేగూరి వెంకటరమణ

శాకాంబరిగా అమ్మవారు

మన్సూరాబాద్, జూలై 21 : బోనాల నేపథ్యంలో మన్సూరాబాద్, సీఆర్ ఎన్‌క్లేవ్‌లో స్వయంభూ పోచమ్మ ఆలయంలో అమ్మవారిని ఆదివారం శాకాంబరిదేవి రూపంలో అలంకరించి పూజలు చేశారు. 28న నిర్వహించనున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆనవాయితీ ప్రకారం ఆదివారం కుమ్మర సంఘం ఆధ్వర్యంలో మొదటి బోనం సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో మొదటి బోనం సమర్పించేందుకు ఆలయానికి విచ్చేసిన కుమ్మర సంఘం ప్రతినిధులకు స్వాగతం పలికారు. కొప్పుల విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. 15 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించనున్నట్లు తెలిపారు. 26న శ్రీసాయినగర్‌కాలనీ శ్రీదుర్గాదేవి ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్‌చైర్మన్లు పోచబోయిన గణేశ్‌యాదవ్, నాంపల్లి శంకరయ్య, కొప్పుల ఉపేందర్‌రెడ్డి, నాంపల్లి కృష్ణ, అర్చకులు శ్రీధరాచార్యులు పాల్గొన్నారు.

మలక్‌పేట గంజ్‌లో బోనాలు, ఘటాల ఉరేగింపులో శివసత్తుల పూనకాలు

కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో తొలిబోనం

పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ నాంపల్లి హనుమంత్‌రావు

మన్సూరాబాద్, జూలై 21: మన్సూరాబాద్ గ్రామ కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని పోచమ్మ అమ్మవారికి ఆదివారం తొలి బోనం సమర్పించారు. మన్సూరాబాద్ గ్రామ కుమ్మర్ల తొలి బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ నాంపల్లి హనుమంత్‌రావు ఆధ్వర్యంలో మన్సూరాబాద్ కుమ్మరి సంక్షేమ భవనం నుంచి 51 బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లారు. కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాంపల్లి శంకరయ్య,బీఆర్ఎస్ నాయకుడు మామిడి రాంచందర్ హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వైస్‌చైర్మన్లు నాంపల్లి మల్లేశ్, నాంపల్లి వెంకటేశ్, ప్రధానకార్యదర్శి పులైలా శంకర్, కోశాధికారి నాంపల్లి బాల్‌రాజు, సంస్కృతిక కార్యదర్శి నాంపల్లి గణేశ్, సహాయ కార్యదర్శి గుండాల నర్సింహ, కార్యనిర్వాహక కార్యదర్శులు నాంపల్లి వెంకటేశ్, నాంపల్లి మహేశ్ ల్గొన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

బొడ్రాయి వేడుకలు

మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి వేడుకల్లో మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పాల్గొని పూజలు చశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

- బడంగ్‌పేట్



దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా పూజల్లో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఆలయ ట్రస్టు చైర్మన్ శ్యాం కుమార్, మాజీ చైర్మన్ గుండ మల్లయ్య



దిల్‌సుఖ్‌నగర్ బాబా ఆలయంలో.. బుల్లితెరనటుడు సుడిగాలి సుధీర్ కుటుంబసభ్యులు

గురుపౌర్ణిమను పురస్కరించుకుని నాగోల్, బండ్లగూడలో ఉన్న శ్రీ కాత్యాయినీ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న శ్రీశక్తి మంత్రపీఠం ఉపాసకులు ఠాగూర్ సూర్యప్రతాప్‌సింగ్ మహరాజ్....పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

సాయిబాబా ఆలయాల్లో పూజలు

ఎల్బీనగర్ /మన్సూరాబాద్ : గురుపౌర్ణమి సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధి శ్రీరామ్‌నగర్‌కాలనీలోని సాయిబాబా ఆలయం, సూర్యోదయనగర్, సెంట్రల్‌బ్యాంక్ కాలనీ, నాగోల్ డివిజన్ పరిధి జైపురికాలనీలోని సాయిబాబా ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు. శ్రీరామ్‌నగర్‌కాలనీలోని ఆలయంలో కార్పొరేటర్, ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల నర్సింహారెడ్డి, పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త కుటుంబసమేతంగా దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో పూజలు, అభిషేకం నిర్వహించారు. శ్రీరామ్‌నగర్‌కాలనీలోని ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీరామ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు కొప్పుల ఉపేందర్‌రెడ్డి, శ్రీరామహిల్స్‌కాలనీ అధ్యక్షుడు ఎం. నర్సింహారెడ్డి, కాలనీవాసులు సాయినాథ్, రాంచంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో బాబాకు అభిషేకం చేస్తున్న పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

శ్రీరామ్‌నగర్‌కాలనీలోని సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

గురుపౌర్ణమి సందర్భంగా మీర్‌ఖాన్‌పేట్ సాయిబాబా ఆలయం, పులిమామిడిలో నిఖిల్ చేతన కేంద్రం, వివిధ ఆలయాల్లో వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పులిమామిడిలోని నిఖిల్ చేతన కేంద్రంలో గురూజీ అనిల్ కుమార్ జోషి సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అన్నదానాలు చేశారు.

- కందుకూరు

ఏబీసీడీ వర్గీకరణకు మహాధర్నాలో పాల్గొనండి

మాదిగ మహాధర్నా కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మన్సూరాబాద్, జూలై 21: ఏబీసీడీ వర్గీకరణ కోసం చేపడుతున్న మహాధర్నాలో పాల్గొనాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న కోరారు. వర్గీకరణ లక్ష్య సాధనగా ఆగస్టు 9న ఢిల్లీలో నిర్వహించనున్న మాదిగ మహాధర్నా కరపత్రాన్ని ఆదివారం ఎల్బీనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద ఆయన ఆవిష్కరించారు. మహాధర్నాకు ఎల్బీనగర్ నుంచి పెద్దఎత్తున మాదిగలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి వేముగంటి సంపత్, అధ్యక్షుడు పంతం ఉపేందర్, జాతీయ అధ్యక్షురాలు ఆకారపు రుక్కమ్మ, జాతీయ ఉపాధ్యక్షుడు శనగల యాదగిరి, నాయకులు గడ్డమీద గణేశ్, సుగుణమ్మ, రమణమ్మ, యాదమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ భవనం ప్రారంభం..

కొత్తపేట డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీలో నూతన సీనియర్ సిటిజన్స్ భవనాన్ని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్‌తో కలిసి తెలంగాణ రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ప్రారంభించారు. అనంతరం కాలనీలో వేసిన నూతన డ్రైనేజీ లైన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, కాలనీ అధ్యక్షుడు పెంటారెడ్డి, సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు యోగేందర్‌రెడ్డి, యాగిరి, సంజయ్ గౌడ్, శివచారి, కిరణ్ గౌడ్, రమేశ్‌చారి పాల్గొన్నారు.

- ఎల్బీనగర్

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

సాయం అందజేస్తున్న ఎరుకల ఎంప్లాయీస్, ఆదివాసి ఎరుకల సంఘం నాయకులు

వనస్థలిపురం, జూలై 21 : గుంటి జంగయ్య కాలనీలో పసిబిడ్డపై జరిగిన ఘటన అందరినీ కలిచివేస్తోంది. పలువురు ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తున్నారు. ఆదివారం ఎరుకల ఎంప్లాయీస్ అసోసియేషన్, తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించారు. బాలిక తల్లి పేరున రూ.50 వేలు ఫిక్డ్ డిపాజిట్, దాంతోపాటు రూ.21 వేల ఆర్థిక సాయం అందజేశారు. వారు మాట్లాడుతూ.. దారుణానికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాలిక చదువు, భవిష్యత్‌లో తాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్, సదానందం, అడ్వైజర్ ఎర్రబోయిన రామ్మోహన్‌రావు, శ్రీరామ్ జ్ఞానేశ్వర్, సుబ్బారావు, శ్యామ్‌కుమార్, కట్ట మదన్‌కుమార్, ఉంద్రాతి రవి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌కు అవార్డులు

కందుకూరు లయన్ క్లబ్‌కు అవార్డులు వచ్చినట్లు జిల్లా మొదటి వైస్ గవర్నర్ లయన్ డాక్టర్ మహేంద్ర కుమార్‌రెడ్డి తెలిపారు. అవార్డులను లయన్స్ జిల్లా 320 అవార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ కమిటీ సభ్యుడు తాళ్ల అంజయ్యకు గవర్నర్ హరినారాయణ్ భట్టడ్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్నేషనల్ గవర్నర్ సునీల్ కుమార్, ఏరియా లీడర్ నరేందర్ రెడ్డి, నూతన గవర్నర్ కోటేశ్వర్‌రావు, జిల్లా మొదటి వైస్ గవర్నర్ డాక్టరు పీ మహేంద్ర కుమార్‌రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు బీఆర్ రాంరెడ్డి, అధ్యక్షుడు సురుసాని విట్టల్‌రెడ్డి, కోశాధికారి కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్తా, పీఎసీఎస్ డైరెక్టరు తాగల జగదీశ్వర్‌రెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

- కందుకూరు

గురు పౌర్ణమిని పురస్కరించుకొని సలీంనగర్ గణపతి ఆలయంలో చండీహోమం నిర్వహిస్తున్న భక్తులు

గురు పౌర్ణమిని పురస్కరించుకొని సైదాబాద్ సాయినగర్ కాలనీలోని షిర్డి సాయిబాబా ఆలయంలో గురు పూజోత్సవం నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు, డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ సింగ్ ఠాకూర్, పరమేశ్ ముదిరాజ్, చందు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

- సైదాబాద్

గురుపౌర్ణమిని పురస్కరించుకుని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని శ్రీబాలాజీ నగర్‌లోని బాబా ఆలయంలో మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. గాయత్రి నగర్ బ్యాంకు కాలనీలోని సాయిబాబా ఆలయంలో లక్ష్మీప్రసన్న పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు జగన్‌మోహన్ గౌడ్, ముడుపు సందీప్‌రెడ్డి, కృష్ణ, సుధాకర్ రెడ్డి, నాగమణిరెడ్డి, భిక్షపతి, కరుణాకర్ రెడ్డి, యాదగిరి రెడ్డి పాల్గొన్నారు.

- వనస్థలిపురం

భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

చైతన్యపురి వెంకటసాయినగర్‌లోని సాయిసన్నిధి ఆలయంలో పూజల్లో పాల్గొన్న రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఆలయ ట్రస్టు చైర్మన్ ఎన్. శ్రీనివాస్ నాయుడు



దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహించిన మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

ఎల్బీనగర్, జూలై 21 : దక్షిణ షిర్డి దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. పోలీసు అధికారులు, సంస్థాన్ ట్రస్టు సెక్యూరిటీ సిబ్బంది బృందులు లేకుండా చూసుకున్నారు. ఆలయానికి ఇరువైపులా కౌంటర్లను ఏర్పాటు చేసి పీఆర్వోలను అందుబాటులో ఉంచి భక్తులకు సహకారం అందించారు.

బాబాను దర్శించుకున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

గురుపౌర్ణమి సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సాయిబాబా వారిని దర్శించుకున్న అనంతరం ఆలయ ట్రస్టు చైర్మన్ శ్యాంకుమార్, మాజీ చైర్మన్ గుండ మల్లయ్య స్పీకర్‌ను బాబా వారి శాలువా, పూలమాలతో సన్మానించి, ప్రసాదాలు అందజేశారు. బాబా వారిని మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బుల్లితెర నటుడు సుడిగాలి సుధీర్ కుటుంబ సభ్యులు, ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ శ్యాంకుమార్, మాజీ చైర్మన్ గుండ మల్లయ్య, ట్రస్టు కోశాధికారి పూర నర్సింహా గుప్త, ఉపాధ్యక్షులు శంకర్‌రావు, ప్రధాన కార్యదర్శి రఘుకుమార్, సంయుక్త కార్యదర్శులు కోడి రాజశేఖర్, పద్మకర్ ఆత్రే, మాజీ చైర్మన్లు వనం యాదయ్య, బచ్చు గంగాధర్, వనం రంగయ్య , ట్రస్టు ప్రతినిధులు కిరణ్ కుమార్, కృష్ణవేణి, సాయికృష్ణ షిండే, సాయి కుమార్ మేడి పాల్గొన్నారు.

లక్ష మంది భక్తుల సందర్శన.. అందరికీ అన్నప్రసాదం పంపిణీ

దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయాన్ని లక్ష మంది వరకు భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపారు. ఆలయానికి ఇరువైపులా రెండు ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. అన్నప్రసాద వితరణ ప్రాంతంలోనూ షామియానాలు ఏర్పాటు చేశారు.

పూజలు చేసిన రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి

చైతన్యపురి సాయిసన్నిధి ఆలయంలో ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, నాయకులు సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. ఆలయ ట్రస్టు చైర్మన్ శ్రీనివాస్ నాయుడు, హరిశంకర్, నర్సింహా ప్రసాద్ బాబా వారి శాలువాతో రాంరెడ్డిని సన్మానించారు.

ఘనంగా.. గురుపౌర్ణమి వేడుకలు

మలక్‌పేట : గురుపౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు మూసారాంబాగ్, పాత మలక్‌పేట డివిజన్లలోని షిర్డీసాయి సంస్థాన్, సాయిబాబా మందిరాల్లో పూజలు చేశారు. సామూహిక సాయిబాబా వ్రతాలు, లక్ష పుష్పార్చన, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సలీంనగర్‌లోని షిర్డీసాయి సంస్థాన్ ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సామూహిక సాయిబాబా వ్రతాలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి రమేశ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, లక్ష్మి, రామకృష్ణ, దుబాయ్ శ్రీను, మాధవరెడ్డి, ముళ్లపూడి శ్రీనివాసరావు, రఘురాజ్ పాల్గొన్నారు.

పాత మలక్‌పేట డివిజన్‌లో..

పాత మలక్‌పేట డివిజన్ మున్సిపల్ కాలనీలోని షిర్డీసాయి సేవా సంస్థాన్ మందిరంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఆలయంలో లక్ష పుష్పార్చన, సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామ్ కోటేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడు మదన్ రెడ్డి, పీటీ.శంకర్ ముదిరాజ్, ప్రమోద్‌స్వామి, రాము, విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గణపతి ఆలయంలో చండీహోమం

గురు పౌర్ణమిని పురస్కరించుకొని సలీంనగర్ గణపతి ఆలయంలో చండీ హోమం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుడు శ్రీపురం కృష్ణారెడ్డి – లక్ష్మి , రామకృష్ణ – శ్రీదేవి, సంజీవరెడ్డి – కళావతి, చందు – రాజేశ్వరి దంపతులు శాస్త్రోక్తంగా హోమం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ చేశారు. ఆలయకమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి రమేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీపురం కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతినెలా పౌర్ణమిని పురస్కరించుకొని చండీహోమం, ప్రతిరోజు అన్నదానం, విశేష పూజలు నిర్వహించటం జరుగుతుందని వారు తెలిపారు. హోమంలో పాల్గొనే దంపతులు ముందుగానే ఆలయ కమిటీ వద్ద పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు.

సలీంనగర్‌లోని షిర్డీసాయి సంస్థాన్ ఆలయంలో సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు, ఆలయ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి రమేశ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి

పాత మలక్‌పేట మున్సిపల్ కాలనీలోని షిర్డీసాయి సేవాసంస్థాన్ మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు, చైర్మన్ రామ్ కోటేశ్వర్‌రావు, ఉపాధ్యక్షుడు మదన్‌రెడ్డి

గురువులను గౌరవించాలి..

గురువులను గౌరవించాలని కాంగ్రెస్ పార్టీ జీహెచ్ఎంసీ ఫ్లోర్‌లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ సాయిబాబా మందిరం, దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా మందిరంలో పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

- చంపాపేట

సాయిబాబా మందిరం అభివృద్ధికి కృషి చేస్తానని చంపాపేట మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి అన్నారు. గురు పౌర్ణమి మహోత్సవాల్లో భాగంగా రమణారెడ్డి సాయిబాబా మందిరంలో పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు రమణారెడ్డిని సన్మానించి, ప్రసాదం అందజేశారు.

అల్కాపురిలోని సాయిబాబా ఆలయంలో ఆర్కేపురం మాజీ కార్పొరేటర్ దేప సురేఖభాస్కర్‌రెడ్డి సాయినాథుని దర్శించుకున్నారు. పిట్ట సుమతి హరినాథ్‌రెడ్డి, శ్రీనివాస్, బొడ్డుపల్లి మహేందర్, పెద్దపూర సైదులు, కోటేశ్, సంతోష్ పాల్గొన్నారు. - ఆర్కేపురం

PUBLIC NOTICE

The General Public is hereby informed that my Client Smt. G. Rekha W/o. G.Dayakar Reddy, entered into an agreement of sale for purchase of house property vide Flat No's. 304 & 305 in H.No. 17-1-383/107, **"MY HOME PRADEEP APARTMENT"** Situated at Vinay Nagar, Saidabad, Charminar Revenue Mandal, Hyderabad, TG., with its owner M.Ram Mohan Rao S/o. M.Sampath Rao, R/o. Villa No. 107, Keerthi Richmond Villas, Bandla Guda, Rajendra Nagar, R.R.District. If any person or persons having interest, claim over the above said property may contact the under signed with all relevant documents within Five (5) days from the date of publication of this notice, failing which my client will proceed with sale deed to conclude the sale transaction. There after no claims will be entertained.

Sd/- **K.V.JAGANMOHAN REDDY**
ADVOCATE
10-1-557, Nehru Nagar,
West Marredpally, Sucunderabad.
Cell No: 9948090199.